విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

---- జిల్లా కలెక్టర్ ----

విశాలాంధ్ర - ఐరాల : నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ తెలిపారు.బుధవారం పూతలపట్టు మండలం ఎగువ పాలకూర గ్రామంలో స్థానిక శాసన సభ్యులు ఎం. ఎస్. బాబుతో కలసి జిల్లా కలెక్టర్ 35 మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.షన్మోహన్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు, అర్హత కలిగిన లబ్ధిదారులందరికీ ప్రభుత్వం ఇళ్ల పట్టాలను అంది స్తుందన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో ఇంటిని నిర్మించుకుని వారి సొంతింటి కలను సహకారం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆర్థికంగా ప్రతి కుటు ంబం అభివృద్ధి చెందాలని తెలిపారు.ఎంఎల్ ఏ .ఎం.ఎస్.బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలు సంక్షేమం నిమిత్తం నవరత్నాలు కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతు న్నదని, దీనితో పాటు విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని తెలిపారు. ఎంతో మంది నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి దేవిక, తహసీల్దార్ విజయ భాస్కర్, ఎంపీడీఓ గౌరీ, హౌసింగ్ డిఇ సుబ్రహ్మణ్యం, పి ఆర్ ఏ ఈ ప్రసాద్, వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు తలుపులపల్లి బాబురెడ్డి, రాజారత్నం రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త పూతలపట్టు జగదీశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు జయచంద్ర రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపాలి: జనసేన

విశాలాంధ్ర - కార్వేటినగరం :గంగాధర నెల్లూరు నియోజకవర్గం, కార్వేటినగరం మండల కేంద్రం, జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావే శానికి జనసేన ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యుగంధర్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఉమ్మడి మద్రాసులో ఉన్న ఆంధ్రప్రదేశ్ని వేరుచేసి, ఒక ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటుచేసారు. ఆయన జీవితం చిరస్మరణీయం, అనుసంధానీయమని స్తుతించారు. ప్రజలకు ఉపయోగపడని, కార్యకర్తలకు ఉపయోగపడని, నాయకులకు, ఉపయోగపడని నియోజ కవర్గానికి ఉపయోగపడని స్థానిక ఎమ్మెల్యే, ఎక్సైజ్ మంత్రి,ఉప ముఖ్య మంత్రి నారాయణ స్వామిని ఓడించడమే తన ప్రధాన లక్ష్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నువ్వు ఎంతమంది చేత మాట్లాడించిన, ఎవ్వరు మాట్లాడిన నువ్వు ఓడటం ఖాయమని ఎద్దేవా చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కోవడానికి జనసేన టిడిపి సిద్ధంగా ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఒక లక్ష యాభై వేల ఓట్లతో జనసేన టిడిపి గెలవడం ఖాయమని, పవన్ కళ్యాణ్ చంద్రబాబు కలిసి సంయుక్తంగా సరికొత్త ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని ఉద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాయల పాలన తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, ఉపాధ్యక్షులు సురేష్ రెడ్డినరేష్ కదా , నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి వెంక టేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, మండల ప్రధాన కార్యదర్శి నరేష్, మండల కార్యదర్శి రూపేష్, ఎస్ఆర్ పురం మండల ఉపాధ్యక్షులు చార్లెస్, ఎస్ఆర్ పురం మండల యువజన అధ్య క్షులు బాలరాజు, పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్,ఉపాధ్యక్షులు రాఘవ, ప్రధాన కార్య దర్శి ప్రవీణ్, గంగాధర్ నెల్లూరు మండల ఉపాధ్యక్షులు రషీద్, బూత్ కన్వీనర్ తులసి రామ్, వెదురు కుప్పం మండల యువజన అధ్యక్షులు సతీష్, నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, జన సైనికులు పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగిఉండాలి: సీఐ

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల విద్యార్థులకు పుంగనూరు అర్బన్ సీఐ రాఘవరెడ్డి చట్టాలపై అవగాహన కార్యక్రమం బుధవారం రోజున నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులు సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలని లేనిచో ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు అంతేగాక కొంతమంది విద్యా ర్థుల జీవితాలు నాశనం చేయడం కోసం డ్రగ్స్ గంజాయి విక్రయించడం జరుగుతుం దని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉంది ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు నేటి విద్యార్థులే రేపటి పౌరులు కాబట్టి సమాజం పట్ల చట్టాల పట్ల అవగాహన కలిగి పలువురుకు ఆదర్శంగా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్ రెడ్డి వార్డు పోలీసులు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు : పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పొట్టి శ్రీరాము లు జయంతిని పురస్కరించుకొని మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపట మునకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మద్రాసు రాష్ట్రంలో కలిసి ఉన్న ఆంధ్రులకు ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ కావాలని పోరాటం చేస్తూ తన జీవితం త్యాగం చేసి ఆందోళనకు ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు ఆయన వలన మనమంతా ఆంధ్రులుగా జీవించడం జరుగుతున్న దన్నారు ఆయన వలన అనేక సంస్కరణలు పాలకులు ఆంధ్ర రాష్ట్రంలో తీసుకుని రావడం జరిగి ందని వాటి ఫలితాలు నేడు ప్రజలంతా అనుభవిస్తున్నారన్నారు అలాంటి మహనీయుని జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు నేటి సమాజం ఆయన అడుగుజాడల్లో ముందుకు వెళుతూ రాష్ట్ర ప్రగతి కోసం పాటుపడాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నారాయణ గోల్కొండ చైర్మన్ నాగరాజు రెడ్డి వైసీపీ మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి నాయకులు జయరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడండి : బొజ్జల బృందమ్మ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడాలని దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ విజ్ఞప్తి చేశారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె తన కోడలు బొజ్జల రిషితారెడ్డితో కలసి శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 6వ వార్డులో పర్యటించారు. స్థానికులు వీరికి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాజకీయ కక్షతో వైసీపీ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును ఎలా అరెస్టు చేశారో ప్రజలకు వివరించారు. శ్రీకాళహస్తి అభివృద్ధి కావాలంటే తన కుమారుడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని ఆమె కోరారు. అంతకు మునుపు వీరు వైసీపీ బీసీ నేత మిద్దెల హరి ఇంటికి వెళ్లారు. మిద్దెల హరి కుటుంబ సభ్యులు వీరికి హారతి పట్టి స్వాగతం పలికారు. కొంతసేపు తాజా రాజకీయ పరిస్థితులు గురించి చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు గుమ్మడిపూడి దశరథాచారి, తీర్థం వెంకటేశ్వర్లు, సాగర్, మునిరాజా యాదవ్, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

హస్తవ్యస్తంగా డ్రాఫ్ట్ 2023 ఓటర్ జాబితా

విశాలాంధ్ర - గుడిపాల : చిత్తూరు నియోజకవర్గంలోని గుడిపాల మండలంలో 43 పోలింగ్ బూతులకు సంబంధించి డ్రాఫ్టల ఓటర్ల జాబితా అంతా గందరగోళంగా మారి మారిపోయాయని ఓటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులను నిర్లక్ష్యంతోనే ఈ విధంగా జరిగాయని వాపోతున్నారు ఉదాహరణకి ఒకే కుటుంబంలో నాలుగు ఓట్లు ఉన్న ఒకే పంచాయతీలో వేరువేరు బూతుల్లోకి జాబితా మారింది, దీనిపై అధికారులు చొరవ చూపి ఓటర్ల జాబితా సరిచేయాలని కోరి ప్రార్థిస్తున్నారు.

మహాపురుషుడు పొట్టి శ్రీరాములు: మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర -చిత్తూరు: ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి, మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అని రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం నందు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి మంత్రి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ అమరజీవి పొట్టి శ్రీరాములు భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణకు తన ప్రాణ త్యాగం చేశారని తెలిపారు. పొట్టి శ్రీరా ములు 1930లో ఉప్పు సత్యాగ్రహం, 1941-1942 సంవత్సరాల్లో సత్యాగ్రహాలు, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల మూడుసార్లు జైలుశిక్ష అనుభవించారని తెలిపారు. మద్రాసు రాజ ధానిగా వుండే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు 1952 అక్టోబర్ 19న మద్రాసులో బులుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహారదీక్ష ప్రారంభించారని, ప్రజలు శ్రీరాములుకు మద్దతుగా సమ్మెలు, ప్రదర్శనలు జరిపారని తెలిపారు.పొట్టి శ్రీరాములు 15 డిసెంబర్ 1952 రాత్రి మరణించారని తెలిపారు. 1952 డిసెంబర్ 19న ప్రధాని నెహ్రూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేస్తామని ప్రకటిం చారన్నారు. 1 అక్టోబర్ 1953న, కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం స్థాపించబడిందని, తరువాత తెలంగాణ అని పిలువబడే హైదరాబాద్ రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే జిల్లాలు ఆంధ్ర రాష్ట్రంతో కలిసి ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడ్డాయని, అనంతరం 1 నవంబర్ 1956 న హైదరాబాద్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎం ఎల్ సి భరత్, చిత్తూరు ఎం ఎల్ ఏ ఆరణి శ్రీనివాసులు, నగర మేయర్ అముద, ఏపిఎస్ ఆర్టిసి వైస్ ఛైర్మన్ విజయనంద రెడ్డి,డిఆర్ఓ ఎన్. రాజశేఖర్, జెడ్పి సిఈఓ ప్రభాకర్ రెడ్డి, మెప్మా పిడి రాధమ్మ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆక్రమణలకు గురికాకుండా తగినచర్యలు: కమిషనర్

విశాలాంధ్ర -చిత్తూరు : నగరపాలక సంస్థ పరిధిలో చెరువులు, నగరపాలక సంస్థకు చెందిన స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ అరుణ నగర ప్రణా ళిక విభాగం అధికారులను ఆదేశించారు. గంగినేని చెరువు దక్షిణం వైపు ఉన్న స్థలాన్ని కమిషనర్ పరిశీలించారు. చెరువు స్థలం ఆక్రమ ణలకు గురికాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ప్రణాళిక విభా గం అధికారులు ఆదేశించారు. మిగిలిన శాఖలను సమన్వయం చేసు కొని చర్యలు చేపట్టాలన్నారు. దుర్గా నగర్ కాలనీ చెరువు, కట్ట మంచి చెరువు, బుడమాల చెరువులో ఆక్రమణలు జరగకుండా తీసుకో వాల్సిన చర్యలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. చెరువు స్థలంలో వేసిన వ్యర్థాలను తొలగించాలని ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎసీపీ రామకృష్ణుడు, సానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, లోకనాథం, ప్రణాళిక విభాగం అధికారులు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా జననేత పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - పాలసముద్రం: జననేత నిత్యం పేద ప్రజల కోసం మండల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు పాటుపడు తున్న నాయకుడు వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్యామల శివప్ర కాష్ రాజు పుట్టినరోజు వేడుకలను మండలంలోని ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు చూపిస్తున్న ప్రేమ అభిమా నాలు ఎప్పటికీ మరు వలేనని నిత్యం పేద ప్రజల కోసమే పనిచేస్తూ ముందుకు వెళ్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు శరవణ సుధా తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వటినగరంలోని రాస్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఆర్కేవీబి పేట పంచాయతీ రాజుల కండిగా గ్రామంలోని ఉపాధ్యాయ దంపతులు ఎన్. మణి, పిడి భార్య టీచర్‌గా పని చేస్తున్నారు. విరి పెండ్లి రోజు సందర్భంగా బుధవారం వృద్ధులకు స్వీట్లు, పండ్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, దేవిష్, హిందూజ,రాస్ పర్యవేక్షకులు ప్రకాష్, వృద్ధులు పాల్గొన్నారు.

బస్సు బోల్తా - ప్రయాణికులకు గాయాలు

విశాలాంధ్ర - గుడిపాల : శ్రీ బాలాజీ ప్రైవేట్ ట్రావెల్స్ పాండిచ్చేరి టు హైదరాబాద్ చిత్తూరు టు వేలూరు హైవే పల్లూరు బస్టాప్ వద్ద నిన్నటి రాత్రి అదుపుతప్పి బస్సు బోల్తా పడడంతో సుమారు 20 మం దికి స్వల్ప గాయాలు అందులో ఏడు మందికి తీవ్రంగా గాయాలు ఒక తనికి కాలు ఫ్రాక్చర్ కావడంతో దాదాపు నాలుగు 108 అంబు లెన్స్ వాహనాల ద్వారా సీఎంసికి మరియు జిహెచ్ హాస్పిటల్ చిత్తూర్ కి తరలించారు.

వాటర్ షెడ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: వాటర్ షెడ్ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గిరిధర్ రెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం మత్తువారిపల్లెలో బుధవారం వాటర్ షెడ్ పథకం లో సబ్సిడి లో మంజూరైన పైపులనురైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ జె ఈ తేజస్విని, పి ఓ శాంతి, టిఏలు దొరై రాజ్, షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు మినీ గ్రంథాలయంలో బుధవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పర్యవేక్షకులు రెడ్డి హబీబ్ ,ప్రజలు పాల్గొన్నారు.

గుండెపోటుతో మరణించిన సి.శ్యామలమ్మ

విశాలాంధ్ర -సదుం : సదుం మండలం పాలమందలో నివాసం ఉంటున్న శ్రీమతి సి.శ్యామలమ్మ నిన్న 31-10-2023 సాయంత్రం 6 గంటలకు గుండెపోటుతో హఠాత్తుగా మరణించింది. ఈ విషయం తెలియగానే కుమార్తె డి. శ్రీలత ఎంపీటీసీ ఎర్రత్తి వారి పల్లి ,డి .ధన శేఖర్ రెడ్డి అల్లుడు మాజీ సర్పంచ్ వారు ఎంతో భావోద్వేగం చెం దారు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల బంధువులు ఈ విషయం తెలి యగానే వెంటనే రావడం జరిగింది. ఈరోజు మధ్యాహ్నం 1.30 కి అంత్యక్రియలు జరిపారు ఆమె మృతదేహాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి: ఎస్ఐ

విశాలాంధ్ర - కార్వేటినగరం: విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్.ఐ దస్తగిరి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు ఎస్.ఐ కళాశాల ప్రిన్సిపాల్ విజియులురెడ్డి ఆధ్వర్యంలో అవగానకల్పించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదన సంపాదించాలని సైబర్ నేరాలకు పాల్పడుతుంటారని అలాంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలని తెలిపారు. అలాగే విద్యార్థుల గత వివరాలను ఇతరులకు తెలియకుండా తను జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నా ఈ కార్యక్రమంలో ఏఎస్.ఐ మునికృష్ణ, అధ్యాపకులు డాక్టర్ ధనంజయులురెడ్డి పలువురు.

అతిథి అధ్యాపకులకు ధరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - కార్వేటినగరం: జూనియర్ కళాశాలలో ఖాళీలున్న అతిథి అధ్యాపకుల ఉద్యోగ భర్తీకొరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ పీ.స్వరూప తెలిపారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో ఖాళీగా ఉన్న భౌతిక శాస్త్రం అధ్యాపకులుగా బోధన అందించడానికి అతిథి అధ్యాపకులు కావలని, విద్యార్హత ఎంఎస్సీ ఫిజిక్స్ పూర్తి చేసిన అభ్యర్థులు ఆశక్తి కలిగిన వారు ఈ నెల 10 తేదీ లోపు తమ విద్యార్హత ఒరిజినల్ సర్టిఫికేట్లతో పాటు, జిరాక్స్ కాపీ ఒక సెట్ కళాశాలలో సంప్రదించాలన్నారు.

నేను చిత్తూర్‌లో సామాజిక సాధికార బస్సు యాత్ర

విశాలాంధ్ర- చిత్తూరు: వైసిపి పార్టీ చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్ర గురువారం చిత్తూరు నగరంలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లను బుధవారం రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎమ్మెల్సీ భరత్ చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి లు పరిశీలించారు. యాత్ర గురువారం మధ్యాహ్నం ఒంటిగంటకు చిత్తూరు నగరం కట్టమంచిలో ప్రారంభమై నాలుగు గంటలకు స్థానిక నాగయ్య కళాక్షేత్రం వరకు కొనసాగుతుంది. అక్కడ బహిరంగ సభను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి పలువురు మంత్రులు జిల్లాకు చెందిన ఎంపీలు ఎమ్మెల్యేలు పాల్గొంటున్నట్లు చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు తెలిపారు. ఈ బస్సు యాత్ర నేపథ్యంలో గురువారం నగరంలో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

బొజ్జల కుటుంబ సభ్యులకు జనసేన నేతల పరామర్శ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం ఊరందూరులో బొజ్జల కుటుంబ సభ్యులను బుధవారం జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితారెడ్డితో సమావేశ మయ్యారు. శ్రీకాళ హస్తి గ్రామీణ పోలీసు స్టేషన్ వద్ద శాంతి యుతంగా ధర్నా నిర్వ హించిన బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రా సిటీ కేసు పెట్టడం బాధాకరమన్నారు. బొజ్జల కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని వినుత కోటా భరోసా ఇచ్చారు. అక్ర మంగా కేసులు పెట్టిన పోలీసులపై వచ్చే జనసేన - టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంలో చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళ హస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవ య్య, నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, శ్రీకాళహస్తి పట్టణ ఉపాధ్యక్షులు తోట గణేష్, ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, తొట్టంబేడు ప్రధాన కార్యదర్శి పేట చంద్ర శేఖర్, నాయకులు గురవయ్య, దినేష్, తులసీ రామ్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం



విశాలాంధ్ర-పలమనేరు :ఆంధ్ర రాష్ట్ర రాష్ట్రం అవతరించిన దినోత్స వాన్ని పురస్కరించుకోన్న పలమనేరు పట్టణంలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు బుధవారం ఆంధ్ర రాష్ట్రంగా అవతరించిన దినోత్స వాన్ని సీనియర్ సివిల్ న్యాయమూర్తి పి. శ్రీనివాసరావు పురస్కరిం చుకొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఆంధ్ర రాష్ట్రం తమిళనాడు నుండి నవంబరు 1 తేదీ 1953న అవతరిం చినది. అనంతరం హైదరాబాదు నవాబులతో సంబంధం చేకూర్చు కొని 1956లో ఆంధ్రప్రదేశ్ గా ఏర్పడినది.ఈ యొక్క ఆంధ్రప్రదేశ్ ఏర్పడడానికి పొట్టి శ్రీరాములు ఎంతో త్యాగం చేసి ఆయన జీవితాన్ని సమర్పించారని కొనయాడారు.ఈ యొక్క కార్యక్రమంలో పలమనేరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మీపతి, న్యాయవాదులు భాస్కర్ నారాయణరెడ్డి, ఇర్షాద్ ఆలీ,గోపాలకృష్ణయ్య, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూములను ఆక్రమించుకున్న వారిపై చర్యలు చేపట్టాలి

----- సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు -----

విశాలాంధ్ర - చిత్తూరు : ఐరాల మండలం, గాజులపల్లి గ్రామం దళిత వాడకు సంబంధించిన గ్రామస్తులు తరతరాలుగా పూర్వీకులు నుండి ఉపయోగించుకుంటున్న పేడదెబ్బలను గాజులపల్లి దళితులకు సంబంధించిన సుమారు ఒకటిన్నర ఎకరా భూమిని అగ్రవర్ణ భూస్వామి ఆక్రమించుకోవడం జరిగింది. గాజులపల్లె దళితవాడ గ్రామస్తులు బుస్వామిని అడిగితే మీ చేతనైనది చేసుకోండి ఇది నాది పట్టా తీసుకున్నామని భూస్వామి బెదిరిస్తున్నారని అన్నారు. పూర్వీకుల నుండి తరతరాలుగా గాజులపల్లి గ్రామదళితులు ఉపయోగించుకుంటున్న పేడ దిబ్బలను అలాగే గాజులపల్లి దళిత గ్రామస్తులకు సంబంధించిన భూమిని రెవెన్యూ అధికారులు పరిశీలించి గాజులపల్లి దళితవాడ గ్రామస్తులకు అప్పగించి న్యాయం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు డిమాండ్ చేశారు . దీనిపై చర్యలు తీసుకోవాలని చిత్తూరు రెవెన్యూ డివిజనల్ అధికారి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గాజులపల్లి దళితవాడ గ్రామస్తులు పి. జ్యోతి, పి .రామచంద్రయ్య.పి. కుమార స్వామి, చంద్రయ్య, జయ బాల,పి. ఎన్ . బాబు, భరవత్ రాజ్, వీరమ్మ, గీత, పద్మ సుమతి, ప్రభయ్యా తదితరులు పాల్గొన్నారు.

రహదారి సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: మండలంలోని తగ్గు వారి పల్లె ఇందిరమ్మ కాలనీ ఎందు నెలకొన్న దారి సమస్యను పరిష్కరించాలని పరిష్కరించాలని కోరుతూ ఆ కాలనీవాసులు ఇంచార్జ్ తహసిల్దార్ అనిల్ కుమార్ కు విన్నవించుకున్నారు. గతంలో ఇదే కాలనీ ఏర్పడినప్పుడు స్థలాన్ని ప్రభుత్వానికి ఇచ్చిన వారి కుటుంబీకులే ప్రస్తుతం 16 సంవత్సరాల నుండి నడుస్తున్నటువంటి రహదారిని మూసివేసి అక్కడ ఇంటి నిర్మాణం కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. విచారించిన అధికారులు పోలీసుల సహకారంతో ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అక్రమ కట్టడాలు, నిర్మాణాలు చేసినచో కఠిన చర్యలు చేపడతామని పోలీసుల సమక్షంలో హెచ్చరిక బోర్డును ఆ స్థలంలో ఏర్పాటు చేశారు. కాగా ఎన్నో ఏళ్లుగా నడుస్తున్నటువంటి ఈ దారిలో ఉన్నఫలంగా నిర్మాణాలు చేయడం పట్ల స్థానికులు పలువురు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

ఆవేశపరుడే గాని అవినీతిపరుడు కాదు

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు: మండలంలో వైసిపి నాయకులు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఆవేశపరుడే కానీ అవినీతిపరుడు కాదని రాష్ట్రంలో సీఎం సొంత నియోజకవర్గ తరువాత జీడీ నెల్లూరు నియోజకవర్గం అభివృద్ధిలో రెండవ స్థానంలో ఉందని వైసిపి నాయకులు కొనియాడారు,బుధవారం ఎంపీపీ చాంబర్లో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు ఈ సందర్భంగావారు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం నారాయణస్వామి అభివృద్ధికి మారుపేరు గా నిలిచి నియోజకవర్గాన్నిఅన్ని విధాల అభివృద్ధిచేసి చూపించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు, ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రతి గడపలోని సమస్యలు తెలుసుకొని పరిష్కరించారని తెలిపారు,అంతేకాకుండా శిథిల అవస్థలో ఉన్న గుళ్లను గుర్తించి ఆయన ప్రత్యేక చొరవతో వందల కోట్లు తీసుకువచ్చిన ఘనత ఆయనదే నన్నారు, టీటీడీ అనుసంధానంతో ఒక్కొక్క గుడికి 10 లక్షల రూపాయల వ్యయంతో నియోజకవర్గంలోని 150 గుడి నిర్మాణాలకు మంజూరు చేయించారన్నారు,అలాగే డ్రైనేజీ సమస్య ఉన్న ప్రతి గ్రామాన్ని గుర్తించి సమస్య పరిష్కరించేందుకు ప్రత్యేక నిధులు మంజూరుకు సిఫార్సు చేశారన్నారు, ఇలా అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామిపై కొంతమంది నాయకులు విమర్శించడం బాధాకరమన్నారు,వైసిపి పార్టీలోని కొంత మంది నాయకులు రెడ్డి సామాజిక వర్గాన్ని తిదుతున్నారన్న ప్రచారాన్ని తప్పు పట్టారు,కుల మతాలకు అతీతంగా అభివృద్ధి చేసి చూపిస్తుంటే అలాంటి నాయకుడు పై తప్పుడు ప్రచారం చేయడం సమంజసం కాదని నాయకులు ఎద్దేవా చేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, జిల్లా రైతు అధ్యక్షులు వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నమ్మ రెడ్డి, మండల ఆర్.బి.కె అడ్వైజరి కమిటీ చైర్మన్ బలరామిరెడ్డి, సర్పంచుల సంఘ అధ్యక్షుడుఏకాంబరం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేలు మొదలి, నాయ కులు గోవిం దరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి,వరదరాజుల రెడ్డి,కేశవరెడ్డి, శంకర్ మొదలితదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకి నివాళులు

విశాలాంధ్ర - సోమల : సోమల శ్రీ కొల్ల వెంకట్రామ నాయుడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు కి నివాళులు అర్పించడం జరిగింది. సదరు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ జయరాం మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు భారత స్వతంత్ర సమరయోధుడు. 1901 మార్చి 16న పొట్టి శ్రీరాములు జన్మించారు. శ్రీరాములు ఆంధ్ర ప్రాంతంలో తన దాతృత్వానికి అమరజీవి ("అమరజీవి") అని పిలుస్తారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రాష్ట్రాన్ని డిమాండ్ చేస్తూ 56 రోజుల పాటు నిరాహారదీక్ష చేయడంతో ఆయన ప్రముఖంగా ఎదిగారు. అతని హత్య జాతీయ ఆగ్రహాన్ని రేకెత్తించింది మరియు మూడు రోజుల తరువాత, భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కొత్తగా స్వతంత్ర దేశం ఆంధ్ర రాష్ట్రంగా ఏర్పడుతుందని ప్రకటించారు. ఆ సమయంలో తమిళం మాట్లాడే తమిళనాడు పరిపాలన నుండి స్వతంత్రంగా తెలుగు మాట్లాడే రాష్ట్రాన్ని స్థాపించడానికి అతను తన జీవితాన్ని అంకితం చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గౌతం శివయ్య, రవీంద్రారెడ్డి, గీత, ఈ వీ నాయక్, సుబ్బయ్య ఇతర అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములకి ఘన నివాళి

విశాలాంధ్ర -పలమనేరు : ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం పలమనేర్ యూనిట్ పక్షాన ఒకటి నవంబర్ 23 వ తేదీ ఉదయం 9:30 గంటలకు స్థానిక అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్రనాయకులు వి.గురురాజారావు మాట్లాడుతూ...పొట్టి శ్రీరాములు దేశానికి చేసిన సేవలను కొనియా డారు. స్వాతంత్రం పోరాడిన తర్వాత ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఉన్న తెలుగు వారందరికీ ప్రత్యేక రాష్ట్రం కావాలని పోరాడిన మహానాయకుడు పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు 19 అక్టోబర్ 19 52న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించి 58 రోజులు నిరాహారదీక్ష తర్వాత 15 డిసెంబర్ 19 52న ప్రాణాలర్పించి అమరజీవి అయిన మహానుభావుడు మహాత్మా గాంధీ బోధించిన సత్యము అహింస హరి జనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు ఇటువంటి త్యాగ ధనాల జీవిత చరిత్రలను నేటి తరాలకు తెలియజేయాలని మన కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలోగురు స్వామి నాయుడు, మోహన్,చక్రపాణి శెట్టి,గుణశేఖర్, చంద్రశేఖర్, వినాయకం, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసిన విద్యాశాఖ ఆదికారి

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని సోమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని మధ్యాహ్నం భోజనం ను బుధవారం మండల విద్యాశాఖ అధికారి శ్రీరాములు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు నాణ్యమైన పరిశుభ్రంగా ఆహారం తయారుచేసి వడ్డించా లని తెలిపారు. చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని సూచించారు. ఆయన వెంట పాఠశాల ప్రాధానోపాధ్యాయులు అధ్యాపకులు పాల్గొన్నారు

భార్యను చంపిన భర్త అరెస్ట్

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం బత్తుల వల్ల గ్రామంలో మూడు రోజుల క్రితం జరిగిన ఓ వివాహిత హత్య కేసులో నిందితున్ని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు .బుధవారం సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో నిందితున్ని మీడియా ముందు ప్రవేశపెట్టి హత్యకు సంబంధించిన వివరాలను సిఐ శివకుమార్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా సీఐ శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ బత్తులవల్లం గ్రామానికి చెందిన కాటయ్య (36), పెళ్లకూరు మండలం పెన్నేపల్లి గ్రామానికి చెందిన పావని (27) ఎనిమిది సంవత్సరాల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు.వీరికి ఇద్దరు పిల్లలు. ప్రస్తుతం పావని ఎనిమిదో నెల నిండు గర్భంతో ఉంది.ఇలా ఉండగా సజావుగా సాగిన వీరి కాపురంలో గత కొద్దికాలం నుంచి కలహాలు మొదలయ్యాయి.ఈ నేపథ్యంలో భర్త కాటయ్య తాగుడుకు బానిసై పని కూడా మానేసి ఇంటి వద్ద ఉంటున్నాడు. ఈ క్రమంలో భార్యను తరచూ పుట్టింటి వద్ద నుండి డబ్బులు తీసుకురమ్మని వేధించసాగాడు.ఇలా చేసినప్పుడల్లా తల్లిదండ్రులకు తన గోడును వెళ్లబుచ్చుకొని అక్కడి నుండి డబ్బులు తీసుకుని వచ్చి భర్త కాటయ్యకు ఇచ్చేది.గత నాలుగు నెలల క్రితం ఇదేవిధంగా డబ్బులు తేవాలని కాటయ్య వేధించడంతో అడ్డు చెప్పిన పావనిని తీవ్రంగా గాయపరచడంతో వారి తల్లితండ్రులు ఆమెను తీసుకుని వెళ్లి చికిత్స చేసి అల్లుని పిలిపించుకొని అతడికి డబ్బులు ఇచ్చి తమ బిడ్డను బాగా చూసుకోవాలని చెప్పి పంపించారు.ఆ డబ్బులు అయిపోగానే తిరిగి ఈ వేధింపులు పెట్టడం షరా మామూలుగా మారింది.మరో వైపు తన భార్యకు ఎవరితోనో అక్రమ సంబంధం ఉందని కాటయ్య భార్యపై రోజురోజుకు అనుమానం పెంచుకున్నాడు.ఈ నేపథ్యంలోనే ఈ విషయమై గత కొంతకాలంగా భార్య,భర్తల మధ్య గొడవలు ముదరడంతోపాటు వేధింపులు అధికమయ్యాయి. అయితే రెండు రోజుల క్రితం భర్త వేధింపులు తాళ్ల లేక పుట్టింటికి వెళ్లేందుకు పావని నిర్ణయించుకుని బయలుదేరబోతుండగా దీన్ని జీవించుకోలేని భర్త ఆమెతో గొడవకు దిగి ముందే తెచ్చి పెట్టుకున్న కత్తులతో కాటయ్య భార్య మెడపై తీవ్రంగా దాడి చేశాడు.దీంతో పావని అక్కడే కుప్పకూలింది.స్థానికులు రక్తపు మడుగులో పడి ఉన్న పావనిని చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వరదయ్యపాలెం ఎస్సై నాగార్జున రెడ్డి సంఘటనా స్థలం కు చేరుకున్నారు.అప్పటికే ఆమె ప్రాణాలు గాల్లో కలిసిపోయింది.దీనిపై కేసు నమోదు చేసి పోలీసులు విచారణ ప్రారంభించారు.ఈ క్రమంలో బుధవారం ఉదయం అతన్ని రాచ కండ్రిగ వద్ద అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు.విచారణ వేగవంతంగా చేసి నిందితున్ని త్వరితగతన అరెస్టు చేసిన ఎస్ఐ నాగార్జున్ రెడ్డి, సిబ్బందిని ఈ సందర్భంగా సీఐ శివ కుమార్ రెడ్డి అభినందించారు.

డిప్యూటీ కలెక్టర్‌గా వరదయ్యపాలెం తాసిల్దార్ పదోన్నతి

విశాలాంధ్ర - వరదయ్యాపాలెం : గౌరీ శంకర్‌ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన వైసిపి ప్రజాప్రతినిధులు నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో మండలంలో వరదయ్యపాలెం మండలం నుండి పదోన్నతి పొంది డిప్యూటీ కలెక్టర్‌గా వెళ్తుండడం ఆనందంగా ఉందని మృదుస్వభావి సౌమ్యులు అయినా ఎమ్మార్వో గౌరీ శంకర్ ఎన్నో సున్నితమైన సమస్య ఆత్మకమైన సమస్యలను పరిష్కరిం చడంలో కృషి చేశారని ఆయన సేవలు మండలంలో ప్రజల ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటారని ఆయన ఆయు రారోగ్యాలతో ఉండాలని మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారుఈ సందర్భంగా ఎమ్మార్వో గౌరీ శంకర్ మాట్లాడుతూ ఈ మండలానికి బదిలీ అయిన రోజు ఈ మండలం లో రెవెన్యూ సమస్యలు ఉన్నాయని ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని విన్నాను కానీ విధి నిర్వహణలో అది ఒక భాగం అనుకొని ఇక్కడికి వచ్చానని నాకైతే ఈ మండలంలో నా యకులు ప్రజాప్రతినిధులు ముఖ్యంగా ప్రజలు చూపిన ప్రేమాభి, మానాలు, వారి సహకారంతో ఎన్నో సమస్య లను పరిష్కరించడం జరిగిందని నాకైతే ఈ మండలంలో పనిచేయడం సంతోషంగా ఉందని ఈ మండలం నుండి నేను పదోన్నతి పొంది వెళ్లడం ఆనందంగా ఉందని. తనకు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

టాస్క్ ఫోర్సులో ఘనంగా అవతరణ దినోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి : ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు కార్యాలయంలో బుధవారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా జరిగింది. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడేందుకు కారణమైన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి టాస్క్ ఫోర్సు ఎస్పీ కే.చక్రవర్తి పుష్పాంజలి ఘటించారు. ఆయనతో పాటు డీఎస్పీలు మురళీధర్, చెంచుబాబు, ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, సీఐలు శ్రీనివాసులు, సురేష్ కుమార్ తదితరులు అంజలి ఘటించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓలు మురళీకృష్ణ, ప్రేమ, ఎస్ఐలు మోహన్ నాయక్, రఫీ, ఆర్ఎస్ఐలు, టాస్క్ ఫోర్సు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రముఖ భావకవి, పద్మభూషణ్ దేవులపల్లి కృష్ణశాస్త్రి జయంతి

విశాలాంధ్ర - తిరుపతి : ప్రముఖ భావకవి, పద్మభూషణ్ దేవులపల్లి కృష్ణశాస్త్రి జయంతి సందర్భంగా శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గ్లోబల్ విజ్ఞాన సేవా సంస్థ ఆధ్వర్యాన ఆ సంస్థ అధ్యక్షుడు డా.జి యస్.ప్రసాద్, ప్రముఖ కథా నవలా రచయిత డా.వి.ఆర్.రాసాని, ఆచార్య ఆర్.రాజేశ్వరమ్మ, తెలుగు అధ్యయన శాఖాధ్యక్షులు కలిసి ప్రముఖ కవి, సమీక్షకుడు, జర్నలిస్టు డా.కొత్వాలు అమరేంద్ర ని సన్మానించడం జరిగింది.ప్రొ. రాజేశ్వరమ్మ మాట్లాడుతూ ప్రసిద్ధ సాహితీవేత్తల జయంతి సందర్భంగా ఇలా ప్రముఖ సాహితీవేత్తలను సన్మానించడం ఒక క్రొత్త ఒరవడికి నాంది అని అన్నారు.డా.జి యస్.ప్రసాద్ గారు మాట్లాడుతూ అమరేంద్ర గత 35 సంవత్సరాలుగా కవిగా,సమీక్షకుడుగా, జర్నలిస్టుగా తెలుగు భాషకు ఎంతో సేవ చేస్తున్నారని కొనియాడినారు. డా.రాసాని మాట్లాడుతూ దేవులపల్లి ఎన్నో లలితగీతాలు, భావగీతాలు, సినీగీతాలు రచించారని, వారి జయంతి సందర్భంగా మిత్రుడు అమరేంద్రగారిని సన్మానించడం ఎంతో ముదావహకంగా ఉందన్నారు. తనకు జరిగిన ఈ సన్మానానికి అమరేంద్ర కృతజ్ఞతలు తెలిపారు.డా.జి.యస్ ప్రసాద్,అధ్యక్షుడు, గ్లోబల్ విజ్ఞాన సేవాసంస్థ,తిరుపతి.

ఉపాధిహామీ పనులు కల్పించి వలసలను నివారించండి

---- ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం వినతి ----

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలంలో అన్ని పంచాయతీ లలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు కల్పించి వలసలు నివారించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు బుధవారం తొట్టం బేడే ఏపీవో సుజా తను కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నేతలు మాట్లాడుతూ... ఉపాధి హామీ పనులు లేక కూలీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి కుటుంబానికి ఏడాదికి రెండు వందల పని దినాలు కల్పించాలని కోరారు. ఉపాధి కూలీలకు రోజు కూలీ రూ.600 గిట్టే విధంగా చూడాలన్నారు. ఇక ఉపాధి పనులు జరిగే చోట కూలీలకు మౌళిక వసతులు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. జాబ్ కార్డులు లేక పోయినా ఉపాధి పని చేసే విధంగా వెసలు బాటు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తులసీరాజన్, జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్, రుద్రపాకు శ్రీనివాసులు, మాసారపు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

బెటాలియన్‌లో ఘనంగా అవతరణ దినోత్సవం

విశాలాంధ్ర - వెంకటగిరి: బుధవారం 9వ బెటాలియన్ లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినో త్సవం కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో కమాండెంట్ శ్రీ పి ప్రకాష్ ముఖ్య అతిథిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కమాండెంట్ జెండా వందనం చేసి పొట్టి శ్రీరాములుచిత్రపటానికి పుష్పాలతో నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన త్యాగాల గురించి సిబ్బందికి తెలియజేశారు. చివరిగా స్కూలు పిల్లలకి చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ సిబ్బంది మరియు పోలీస్ ఆఫీసర్స్ అడిషనల్ కమాండెంట్ అరుణ్ బోస్, డిఎస్పి ఎన్టీవీ రామ్ కుమార్ , అసిస్టెంట్ కమాండెంట్స్ ఆనంద్ కన్నా, మనోహర్ పాల్గొన్నారు.

టిడిపితో భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర వెంకటగిరి: లికేంద్ర మాజీ మంత్రి వర్యులు శ్రీమతి వనబాక లక్ష్మినియోజకవర్గ పరిశీలకులు శ్రీ జన్ని రమణయ్య తిరుపతి పార్లమె ంట్ ఎస్సి సెల్ అధ్యక్షులు శ్రీపతిబాబు ముఖ్య అతిథిలుగా.. బాబు ష్యూరిటీ - భవిష్యత్ కి గ్యారెంటీ కార్యక్రమంలో వెంకటగిరి పట్ట ణంలోని కళ్యాణ మండపం నందు మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ మరియు నియోజ కవర్గములో ని అన్ని మండలాల అధ్య క్షులు, ముఖ్య నాయకులు, కార్య కర్తలతో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం లో పాల్గొన్న వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ లివారితో పాటు కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఏ.లీలావతి కర్మక్రియలకు హాజరైన పులివర్తి నాని

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్ళపల్లి గ్రామానికి చెందిన టిడిపి రూరల్ మండలం పార్టీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి కోడలు లీలావతి కర్మక్రియలకు హాజరైన చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నాయకులతో కలిసి లీలావతి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు, కార్యకర్తలు,మహిళలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: డిప్యూటీ సిఎం

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుతో ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఆద్యులు అమర జీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు : కలెక్టర్

తిరుపతి జిల్లా కలెక్టరేట్ నందు ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి : తెలుగు భాష మన మాతృభాష అని, తెలుగువారి కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు అన్నది అమర జీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలి తమే అని జిల్లా ఇంఛార్జి మంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి కే.నారాయణ స్వామి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా జిల్లా ఇంఛార్జి మంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ, పోలీస్ గౌరవ వందన స్వీక రణ, పొట్టి శ్రీరాముల చిత్రపటానికి పూలు సమర్పించి హాజర యిన విద్యార్థులను, అధికారులను, ప్రజలనుద్దేశించి ప్రసంగి ంచగా జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణ రెడ్డి, ఎస్.పి. పరమేశ్వర రెడ్డి, జేసి డి కె.బాలాజీ , అడిషనల్ ఎస్.పి. వెంకట్రావు, డి ఆర్ ఓ పెంచల కిషోర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సి సిపా యి సుబ్రహ్మణ్యం పొట్టి శ్రీరాములు గారి చిత్ర పటానికి పుష్పాం జలి ఘటించారు.కలెక్టరేట్ సమావేశ మందిరం నందు మా తెలుగు తల్లికి మల్లెపూదండ వందన సమర్పణ విద్యార్థులు ఆలపించగా, వక్తల ఉపన్యాసాలు కొనసాగాయి. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మాట్లాడుతూ విద్యే సంపదగా భావించి తల్లిదం డ్రులు విద్యనే ప్రాధాన్యతగా అందించాలని, విద్య కాకుండా తల్లిదం డ్రులు పిల్లలకు ఎన్ని కోట్లు ఖర్చు చేసినా ఉపయోగం ఉండదని, ఇక్కడ హాజరైన విద్యార్థులు భవిష్యత్తులో ఒక మంచి డాక్టర్లుగా, ఇంజనీర్లుగా కావాలని ఆకాంక్షిస్తు న్నాను అని అన్నారు. దేశ భాషలకెల్ల తెలుగు లెస్స అని అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ను తెలంగాణ, ఏపీ రెండు రాష్ట్రా లుగా విభజన జరిగిందనీ, తెలంగాణ సంపద కలిగిన రాష్ట్రంగా, ఏపీ మిగులు సంపద ఏమి లేకుండా మనం విడిపోయామన్నారు. బడుగు బలహీన వర్గాల పిల్లలకు మెరుగైన విద్య ను అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నామని అన్నారు. విద్యా, వైద్యం, వ్యవసా యం తదితర అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చి ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి మెరుగ్గా మన రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందని, ఇంగ్లీష్ మీడియం అమలుతో ఏ దేశం వెళ్ళినా వారు తలెత్తుకుని తిరిగేలా సిబిఎస్ ఈ సిలబస్ అమలుతో మెరుగైన విద్య అందిస్తు న్నామని అన్నారు. పేదరికం పోవాలని కుల మత వర్గ పార్టీ లకు అతీతంగా వివక్ష లేకుండా, బడుగు బలహీన వర్గాలకు అంబేద్కర్ భావాల ఆద ర్శంగా నవరత్నాలతో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అమ్మఒడి, వసతి దీవెన, విద్యా దీవెన, గోరుముద్ద, పేదలందరికీ ఇళ్ళు, నాడు నేడు తదితర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టి వాటిని అమలు చేసి మన ముఖ్యమంత్రి చరిత్ర సృష్టించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది, జిల్లా అధికారులు, వారి సిబ్బంది, విద్యార్థులు , ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం, సంఘమిత్రలో జరుగు అవినీతి అక్రమాలపై విజిలెన్స విచారణ జరిపించాలి

విశాలాంధ్ర - వెంకటగిరి : ఉపాధి హామీ పథకంలో మరియు దక్కిలి మండల సమైక్య .సంఘమిత్ర. కార్యాలయంలో జరుగు తున్న అవినీతి అక్రమాలపై ఈరోజు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండల అభివృద్ధి అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు గద్దల మునెయ్య మాట్లాడుతూ మండలంలో 27 పంచాయితీలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో స్థానిక గ్రామస్థాయి సిబ్బంది మండల స్థాయి సిబ్బంది మమేకమై ఉపాధి హామీ పథకంలో నిధులను అక్రమ మార్గంలో అవినీతికి పాల్పడుతున్నారని సామాజిక తనిఖీ బృందాలు కూడా అవినీతికి పాల్పడుతున్న సిబ్బందితో కలిసి ప్రభుత్వ నిధులకు గండు కుడుతున్నారని తెలియజేశారు ఏపీ అరుణోదయ సంస్కృతి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు దండోపోలో. కిష్టయ్య మాట్లాడుతూ దక్కిలి మండల సమైక్య సంఘమిత్ర కార్యాలయంలో మహిళపాదుపుగ్రూ పులలో. రైతు మిత్ర గ్రూపులలో. యానాది సమైక్యలలో లక్షలాది రూపాయలు అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని దీనిపైన విజిలెన్స్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా సమాచార హక్కు చట్టం2005 ప్రకారం 2021 నుండి 2023 వరకు జరిగిన ఆర్థిక వివరాలు కూడా ఇవ్వాలని తెలియజేశారు లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏపీ ప్రజాసంఘాల ఐక్యవేదిక మండల ప్రధాన కార్యదర్శి ముత్యం చేంచు కృష్ణ. గిరిజన సంఘం నాయకులు పి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

అంగన్ వాడి సమస్యలు పరిష్కరించండి

పిడిని కలిసి వినతి పత్రం సమర్పించిన ఏఐటియుసి, ఐఎఫ్‌టియు నాయకులు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి మేడం ని కలిసి అంగన్వాడీ సమస్యలను వెంటనే పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకో వాలని ఏఐటియుసి అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎమ్.నాగరాజమ్మ కె.నాగరత్నమ్మ ఐఎఫ్టియు అంగ న్వాడీ యూనియన్ నాయకులు ప్రియదర్శిని గంగాదేవిలు కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగిందిఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎఐఆర్ఎస్ యాప్‌ని రద్దు చేయాలని తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ కార్మికులకు అమలుపరుస్తున్న విధంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని ఇంకా అంగన్వాడి వర్కర్స్ స్థానికంగా ఉన్న సమస్యలను సెంటర్ హద్దులు వెంటనే బకాయిలు చెల్లించా లని కోరడం జరిగింది అలాగే యూనియన్ జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించాలని సమస్యలను పరిష్కరిం చాలని మేడం దృష్టికి తీసుకెళ్లగా దీపావళి తరువాత జాయిం ట్ మీటింగ్ ను ఏర్పాటు చేస్తానని పిడి హామీ ఇవ్వడం జరిగింది.

దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

: ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : కరకంబాడి మార్గమధ్యంలోని ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం జాతీయ ఐక్యత దినోత్స వం పురస్కరించుకొని శ్రీ సర్దార్ వల్లభాయ్‌పటేల్ జీవిత చరిత్రపై వకృత్వ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశం అన్ని విభాగాలలో విభిన్న మైన తరుణంలో అందరినీ ఏకతాటిపై నడిపించిన ఘనత సర్దార్ వల్ల భాయ్ పటేల్ దే అన్నారు. ఈ ఐక్యత సూత్రాన్ని దేశ ప్రజలందరూ పాటి స్తూ దేశాభివృద్ధిలో భాగం కావాలని పిలుపునిచ్చారు .అనంతరం విద్యా ర్థులచే వకృత్వ పోటీలను నిర్వహించి ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించి విజే తల కు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి జాతీయ సేవా పథ కం అధికారులు డాక్టర్ టి.చంద్రయ్య ,డాక్టర్ కే.సుజన్‌కుమార్, విభా గాధిపతులు ,అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

యంబియులో ఫిజియోథెరపీ కేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - చంద్రగిరి: మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో ఫిజియో థెరపీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మోహన్ బాబు విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వర్ ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. నిర్ణీత రుసుముతో సామాన్య మధ్యతరగతి ప్రజలకు సేవలు అందించాలనే ఉద్దేశంతో యంబియు ఛాన్సులర్ మంచు మోహన్ బాబు సహ చాన్సులర్ మంచు విష్ణుల ఆదేశాల మేరకు ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్లు ఉపకులపతి ఆచార్య నాగరాజ రామారావు పేర్కొన్నారు. మోహన్ బాబు విశ్వవిద్యాలయం లోని పారామెడికల్ మరి యు హెల్త్ సైన్స్ కళాశాల యంబియు కి ఎదురుగా ఈ కేంద్రాన్ని ఏర్పా టు చేశారని ప్రజలు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని నాగరాజ రామారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ సారధి, పారామె డికల్ విభాగధిపతి డాక్టర్ చంద్రకళాధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయం ఎదుట దళితుల నిరసన

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం, మొరవపల్లి గ్రామస్తులు రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. తరతరాలుగా తమ ఆధీనంలో ఉన్న భూమిని కొందరు ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎం.కొత్తపల్లి గ్రామ లెక్క దాఖలా సర్వే నెంబర్ 774/1, నుంచి 774/5 వరకు గల భూమిలో 1996లో 7 మంది ఎస్సీ రైతులకు ప్రభుత్వం 15ఎకరాల 42 సెంట్లు భూమిని మంజూరు చేసిందని గ్రామస్తులు తెలిపారు. అయితే పక్క గ్రామానికి చెందిన కొందరు సర్వే నెంబర్ 774/1 లో మా ఆధీనంలో ఉన్న 50 సెంట్లు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఏళ్ల తరబడి సాగు చేసుకుం టున్న సదరు భూమిలో దౌర్జన్యంగా ప్రవేశిస్తున్నారని మండిపడ్డారు. భూముల ధరలు పెరగడంతోనే ఈ చర్యకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. ఎంఎల్ఏ తహశీల్దార్ కు ఫోన్ చేసి గ్రామస్తులు న్యాయం చేయాలని సూచించినట్లు గ్రామస్తులు చెప్పారు. ఇకనైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

ఓటర్ల జాబితాలో మీ పేరు సరిచూసుకోండి

- తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత

విశాలాంధ్ర - తిరుపతి : ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితా వెబ్ సైట్ నందు మీ పేరును సరిచూసుకోవాలని తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, నగంపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024 - యొక్క ముసాయిదా ఓటర్ల జాబితా 167-తిరుపతి నియోజక వర్గం సంబంధించి 267 పోలింగ్ కేంద్రాల వివరములు మరియు ఓటర్ల వివరములు ఓటర్ల సమాచారం కొరకు అక్టోబర్ 27 న భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రచురించడమైనదని తెలిపారు. ఓటర్ల వివరాలు ఎన్నికల కమిషన్ వెబ్ సైట్ https://voters. eci.gov.in/ నందు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కావున ఓటర్లు అందరు ఈ వెబ్ సైట్ నందు మీ యొక్క పేరు ముసాయిదా ఓటర్ల జాబితాలో ఉన్నదో లేదో సరి చూసుకోవాలని తెలిపారు. ఓటర్ల జాబితాలో పేరులేని యెడల ఫారం-6 ను పూరించి దరఖాస్తు చేసుకొనవాలని, ఓటర్ల జాబితా లో ఓటరు వివరములు సవరించిన యెడల ఫారం-8 దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఓటరు జాబితాలో చనిపోయిన వారు నమోదు అయినచో అలాంటి ఓటరును తొలగించుటకు ఫారం-7 ధరఖాస్తు చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు కొరకు ఫారం-6 ను ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా కాని, https://voters.eci.gov.in/ వెబ్ సైట్ ద్వారా కానీ, మరియు దగ్గరలోని ఏరియా బూత్ లెవెల్ ఆఫీసర్ (బి.ఎల్. ఓ) ద్వారా కానీ దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఓటరుగా నమోదు అయినా వారు కార్డు ను ఓటర్ హెల్ప్ లైన్ యాప్ మరియు https://voters.eci.gov.in వెబ్ సైట్ ద్వారా కానీ డౌన్లోడ్ చేసుకొని ఉపయోగించు కోవాలని తెలిపారు.

మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం కండి

---- తిరుపతి నగర మహాసభ తీర్మానం ----

విశాలాంధ్ర - తిరుపతి : రెండు రోజులపాటు ఏఐటీయూసీ తిరుపతి నగర 9వ మహాసభలు బైరాగి పట్టెడ. లో జరిగాయి. ఈ మహాసభల్లో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తీర్మానాలు చేశారు ఈ తీర్మానాలను బైరాగి పట్టెడ లో జరిగిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ మహాసభలో ఎన్నికైన కమిటీని తీర్మానాలను ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ చంద్రశేఖర్ రెడ్డి. శ్రీరాములు. శివ. వైఎస్ మణి. లు పాల్గొన్నారు.అలాగే ప్రెస్ మీట్ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు కే వై రాజ ఎన్ డి రవి కోశాధికారి శ్రీనివాసులు ఆఫీస్ బేరర్స్ మరియు నగర సమితి సభ్యులు పాల్గొన్నారు.టీటీడీ కాంట్రాక్ట్ వర్కర్ సమస్యలపై ఈఎస్ఐ- పీఎఫ్ సౌకర్యం కల్పించాలని వారి సమస్యల పరిష్కారానికి దశలవారి ఆందోళన నిర్వహించాలని తీర్మానించడం జరిగింది.- స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అలాగే అంగ న్వాడీ వర్కర్లకు తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా ఆంధ్రాలో కూడా కొనసాగిం చాలని తీర్మానించడం జరిగింది అందు కోసం అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలకు సిద్ధం కావాలని తీర్మానించడం జరిగింది.- కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 26 ఇచ్చేందుకు పోరాటాలకు సన్నద్ధం కావాలని నిర్ణయించడం జరిగింది.- భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని భవన నిర్మాణ కార్మికులకు మాత్రమే వాడే విధంగా అలాగే ప్రభుత్వం వాడుకున్న భవన నిర్మాణ నిధిని సంక్షేమ నిధిలో జమ చేయాలి ఆటో,ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు వీధి విక్రయి దారు లకు హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుకై పెద్ద ఎత్తున పోరాటాలకు కార్మిక వర్గాన్ని సిద్ధం చేయాలని -కాంట్రాక్ట్ వర్కర్స్ జీతాలలో దోపిడీ చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యల కు కార్మికులకు 16 వేల రూపా యల జీతం కై అధికారులు పై ఒత్తిడి చేసి కార్మికులకు 16000 అందే విధంగా ప్రయత్నం చేయా లని ఇవి కాక మరో 10 తీర్మా నాలను మహాసభ తీర్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సమితి ఏర్పాటు చేయడం జరిగిం ది.ఏఐటియుసి తిరు పతి నగర సమితి 43 మందితో ఇందులో 21 మంది కార్య దర్శి వర్గ సభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది.గౌరవ అధ్యక్షు లుగా గోవిందస్వామి అధ్యక్ష కార్యదర్శులుగా కే వై రాజా - ఎన్ డి రవి కోశాధికారిగా ఎం శ్రీనివాసులు ఉపా ధ్యక్షులుగా :-విశ్వనాధం.సురేష్. రైల్వే బాల .నరసింహులు. దొర స్వామి..రవి .ప్రమీల. సుధాకర్. అల్లాబకస్ తొమ్మిది మంది సహాయ కార్యదర్శులుగా వెంకటేష్.మురుగేష్. ఎపి.బాల. బాబు.మీన.గణేష్.సురేంద్ర.. కిషోర్..వెంకటెస్ బాబు. కౌన్సిల్ సభ్యులుగా మరో 22 మందిని ఎంపిక చేయడం జరిగింది.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా



చంద్రబాబు విడుదలపై హర్షం

116 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్న చెంగలరాయల్ ఆచారి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం నారావారిపల్లి ముద్దు బిడ్డ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు 53 రోజుల తర్వాత బెయిల్ లభించడంతో ఎ.రంగంపేటకు చెందిన నాయకుడు చంద్రగిరి నియోజకవర్గ బిసి సెల్ కార్యదర్శి చెంగలరాయల్ ఆచారి ఆధ్వర్యంలో గంగమ్మ గుడి వద్ద 116 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. చంద్రబాబు నాయుడు తన రాజకీయ జీవితంలో ఎప్పుడు తప్పు చేయలేదని తప్పు చేయబోడని నీతి నిజాయితీగా రాజకీయాలు చేసిన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. రాజకీయ కక్షపూరితంగానే మా అధినాయకుడి పై అవినీతి మరకలు అంటించారని దుయ్యబట్టారు. త్వరలోనే వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి, నాయకులు అంటించిన అవినీతి మరక నుంచి మా అధినేత నారా చంద్రబాబు నాయుడు మచ్చలేని నాయకుడిగా తిరిగి వస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రంగంపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు భూపతి రాయల్,దేవీలాల్, తోకల రమేష్, ఎం.సి హేమ కుమార్ రాయల్, భూదేవి,కిషోర్, జ్ఞాన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణము సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలుగు జాతికి గర్వకారణమైన శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని పోరాడి తెచ్చి పెట్టిన ఘనత శ్రీ పొట్టి శ్రీరాములు అని సురేష్ బాబు తెలియజేశారు. తెలుగు ప్రజల మాతృభాష ఎప్పటికీ ఎన్నటికీ మరవలేని అని అన్నపూర్ణ రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు, విజయలక్ష్మి, ఏవో అన్నపూర్ణ రావు, పంచాయతీ కార్యదర్శులు మరియు డిజిటల్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ కప్ క్రికెట్ పోటీల్లో భారత్ విజయం సాధించాలి

విజయం సాధించి దేశ కీర్తిని నలుగు దిశలా చాటాలని చిల్లీస్ అంజి ఆకాంక్ష

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : వరల్డ్ కప్ క్రికెట్ పోటీల్లో భారత్ జట్టు విజయం సాధించాలని హెటల్ అసోసియేషన్ నగర అధ్యక్షులు చిల్లీస్ రెస్టారెంట్ అండ్ హెటల్స్ అధినేత వీరాంజ నేయులు (చిల్లీస్ అంజి) ఆశాభావం వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్ లోని చిల్లీస్ రెస్టారెంట్ అండ్ హెటల్ లో మూడు అడుగుల క్రికెట్ కప్ నమూనాను తయారుచేసి ప్రదర్శించారు. అంతేకాకుండా వరల్డ్ క్రికెట్ కప్ లో భారత్ విజయం సాధిస్తే ప్రపంచ నలుమూలల భారతదేశ కీర్తి ప్రతిష్టలు నలుగు దిశల పెరుగుతా యన్నారు. విజయ పదం దిశగా భారత జట్టు ముందుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. అంతకు ముందు తయారుచేసిన మూడు అడుగుల వరల్డ్ కప్ నమూనాను నగరవీధుల గుండా చిల్లీస్ రెస్టారెంట్ అండ్ హెటల్స్ సిబ్బందిప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో చిల్లీస్ రెస్టారెంట్ అండ్ హెటల్స్ సిబ్బంది కస్టమర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గృహ రుణాలకు 150 కోట్లు కేటాయింపు

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : ప్రముఖ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ వృద్ధి హెూం ఫైనాన్స్ చిన్ని తరహా గృహ నిర్మాణాల కోసం 150 కోట్ల రుణాలను అందించనున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపకులు, ఎండి సుంకు రాంనరేష్ తెలిపారు. తిరుపతిలోని విలేకరులతో మాట్లాడుతూ బిఎఫ్ఎస్ఐ,ఎఫ్ఎంసిజి రంగాలలో 25ఏళ్లు పైగా విశేష అనుభవం కలిగినది. బెంగళూరు కేంద్రంగా వృద్ధి ఫైనాన్స్‌ను 202లో ప్రారంభించామన్నారు. చిన్న తరహా గృహ రుణాల ను అందించేందుకు, వ్యాపారాన్ని మరింతగా పెంచుకునేందుకు సిరీస్ ఏలో భాగంగా ఎలివేషన్ క్యాపిటల్ నుండి రూ.150 కోట్లను సమీకరించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతి, కర్నూలు, నెల్లూరు, హిందూ పురం, మదనపల్లె, అనంతపురం, కర్నాటకలోని బెంగళూరు, హెూసకోట్, నేలమంగళ, చందా పుర, కెంగేరి, బంగారుపేట, చిక్కబల్లాపుర, మైసూర్, మద్దూర్, తుమకూరు, బీదర్, హుబ్లీ, బెల గావి, గుల్బర్గా పట్టణాల్లో ఇరవై శాఖలను వృది హెూమ్ ఫైనాన్స్ కంపెనీ ప్రారంభించి ఉద న్నారు. 'ఏడాది లోనే వందలాది మంది వినియోగదారులకు సగటున రూ. 8-10లక్షల పరిమాణంతో గృహ రుణాలను పొందడంలో సహాయం చేసిందని తెలిపారు. ఈ సమావేశం లో మిథుల్ అరోరా,సందీప్,అరోరా,సునీల్ మోహత పాల్గొన్నారు.

ఘనంగా అవతరణ దినోత్సవం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- మండలంలోని పల్లమాల పంచాయతీలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నల గోపాల్ రెడ్డి మాట్లాడు తూ ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో అన్యాయానికి గురవుతున్నామనే భావనతో ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిమాండ్‌కు బీజం పడింది. ఈ క్రమంలో పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం, భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ఉద్యమంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. 1953 నవంబర్ 1న తెలుగు మాట్లాడే 11 జిల్లాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. ఈ 11 జిల్లాలు ఆనాడు మద్రాస్ రాష్ట్రంలో ఉండేవి. ఆ సమయంలో భాషాప్రయుక్త రాష్ట్రాల డిమాండ్. 1953, అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం అవతరించగా 1956 నవంబర్ 1న హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడంతో ఆంధ్ర రాష్ట్రం కాస్తా ఆంధ్ర ప్రదేశ్‌గా మారింది. 1956 నవంబర్ 1న హైదరాబాద్ రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రంలో విలీన మైంది. దీంతో ఆంధ్రప్రదేశ్ ఏర్పాటయ్యిం దన్నా రు. హైదరాబాద్ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలీనం కావడాన్ని అప్పట్లో హైదరాబాద్‌లో ఉన్న కొందరు తీవ్రంగా వ్యతిరేకించారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు ఎంపికయ్యారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, కేంద్ర కార్యాలయం, 5వ లైను ద్వారకానగర్, విశాఖపట్నం -530016.

తిరుపతి బ్రాంచి నూతన ప్రాంగణంలోకి మార్పు

తేదీ:08-11-2023 బుధవారం నుండి

మనబ్యాంకు తిరుపతి బ్రాంచిని ప్రస్తుతం ఉన్న డోర్ నెం. 8-852, పళని థియేటర్ ఎదురుగా, రాయలచెరువురోడ్డు తిరుపతి నుండి డోర్‌నెం.19-12-344 బైరాగిపట్టెడ మెయిన్ రోడ్డు పద్మావతిపార్కు వెనుకవైపు, (వాటర్ ట్యాంకు దగ్గర), తిరుపతిలోని నూతనప్రాంగణం లోనికి మార్చబడుతుంది. కావున మన బ్యాంకు సభ్యులు, ఖాతాదారులు, శ్రేయోభిలాషులు, మిత్రులు గమనించగలరని కోరుచున్నాను.

తేది: 02-11-2023 ఇట్లు

తిరుపతి ముఖ్యకార్యనిర్వహణాధికారి

బహిరంగ ప్రకటన :

నా క్లయింటు కృష్ణాజిల్లా, ఘంటసాల మండలం, ఘంటసాల గ్రామ కాపురస్తులు పోతన పట్టాభివలం ప్రసాద్ S/o. ఆంజనేయులు, సందుపట్ల వెంకట నరసింహారావు, S/o. వెంకయ్య ఊట్ల కృష్ణారావు S/o. సోమయ్య గార్ల వద్ద నుంచి సమాచారం పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా నా క్లయింటు కింద తెలుపబడిన షెడ్యూలు దాఖలు ఆస్తిని చిత్తూరు జిల్లా, తిరుపతి రూరల్ మండలం తిరుచనూరు పోస్ట్ & గ్రామము కొత్రమంగళం రోడ్ డోర్.నెం. 7-121, ఇంటిలో నివసించుచున్న (లేటు) పోలకాని కుప్పారెడ్డి కుమారుడు పోలకారి రోసిరెడ్డి గారి వద్ద నుండి తేది.20-07-2020న గుంటూరు జిల్లా, గుంటూరు మండలం, చోడవరం గ్రామం, లలితా పీఠం ఎదురుగా డోర్.నెం. 4-481లో కాపురం ఉంటున్న (లేటు) పి. అంజయ్య గారి కుమారుడు ప్రత్తికొండ కోటేశ్వరరావు (అలియాస్) జోసఫ్‌రాజు గారికి విక్రయించిన షెడ్యూలు ఆస్తి, సదరు ఆస్తిని నా క్లయింటు కొనుగోలు చేయుటకు ఒప్పందము చేసుకున్నారు. సదరు దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనా అభ్యంతరములు వున్న క్లయిమ్‌లు వున్న నాకు గాని నా క్లయింట్స్‌కి వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. ఎటువంటి అభ్యంతరములు నాలుగు రోజుల్లో తెలియజేయవలెను. లేనిచో షెడ్యూలు ఆస్తిని వివాదము లేని ఆస్తిగా భావించి నా క్లయింట్స్ సరైనా విక్రయ దస్తావేజు వ్రాయించుకోగలరు.

షెడ్యూలు ఆస్తి :

1వ అయిటం :చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ 8డి తిరుపతి, రేణిగుంట సబ్. డి. తిరుపతి రూరల్ తిరుచానూరు గ్రూపు, తిరుచానూరు గ్రామ లెక్క దాఖలా, సర్వే నెం. 396/15 రులో పూరా విస్తీర్ణం ఎం.05 సెంట్లున్న మరియు సర్వేనెం. 396/14రులో పూరా విస్తీర్ణం ఎం. 05 సెంట్లు లో ఎం. 02 సెంట్లు గల భూమి వెరసి ఎం.07 సెంట్లు భూమికి చెక్కుబంది వివరము.తూర్పు : పోలకారి రోసిరెడ్డి భూమి

పడమర : పోలకారి రోసిరెడ్డి భూమి

ఉత్తరం : పోలకారి రోసిరెడ్డి భూమి, దక్షిణం : బండి బాట

ఈ నాలుగు హద్దుల మధ్యన ఎం. 07 సెంట్లు గలభూమి పూరా విక్రయం మరియు

2వ అయిటం: చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ 8.డి. తిరుపతి రేణిగుంట సబ్.డి. తిరుపతి రూరల్, తిరుచానూరు గ్రూపు తిరుచానూరు గ్రామ లెక్క దాఖలా, సర్వే నెం. 396/19 రులో పూరా విస్తీర్ణం ఎం. 05 సెంట్లు భూమి చెక్కుబంది వివరము

తూర్పు : సర్వే నెం. 396 / 17 రు గల భూమి

పడమర : పోలకారి రోసిరెడ్డి భూమి

ఉత్తరం : 1వ అయిటం భూమి

దక్షిణం : బండి బాట

ఈ నాలుగు హద్దుల మధ్యన గల ఎం.05 సెంట్లు భూమి పూరా విక్రయం అంతు మొత్తం 1,2 అయిటములు మొత్తం విస్తీరం ఎం.12 సెంట్లు గల భూమి పూరా విక్రయం. ఇది అసైన్‌మెంట్ ఆస్తి కాదు. ఇందులో ఎలాంటి కట్టడములు లేవు, సదరు ఆస్తి తిరుచానూరు గ్రామ పంచాయితీ పరిధిలో కలదు.

Ch. V.K. PRASAD, M.A., L.L.B
Advocate, Avanigadda, Krishna Dt.
Cell : 8978720736, 9059131894

అమరజీవిని ఆదర్శంగా తీసుకోవాలి: ఆర్డీవో

విశాలాంధ్ర - గూడూరు : నెల్లూరు జిల్లా ప్రాంతానికి చెందిన పొట్టి శ్రీరాములు 56 రోజులపాటు ఆమరణ నిరాహారదీక్ష ప్రాణ త్యాగంతో ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటైందని, ప్రతి సంవత్సరం నవంబర్ ఒకటో తేదీన ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కిరణ్ కుమార్ శ్రీపొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన శ్రీ పొట్టి శ్రీరాములుని తెలుగు ప్రజలందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన పోరాట యోధుల త్యాగాలు, పోరాటాలను ఆదర్శంగా తీసుకోవాలని ప్రజలను కోరారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడడంతో ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారి సత్తాను తెలిపేందుకు అవకాశం కలిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆశ వర్కర్ జయమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలి: ఏఐటియుసి

విశాలాంధ్ర - తిరుపతి: జిల్లా వడమాల పేట మండలంమరియు పి హెచ్ సి.ఎస్ వి పురం సచివాలయం పరిధి లో పనిచేస్తున్న ఆశ వర్కర్ జయమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందిందని ఆమె కుటుంబాన్ని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఏఐటీయూసీ అనుబంధ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హేమావతి చాముండేశ్వరి డిమాండ్ చేశారు. ఎస్వీ పురంలో జయమ్మ భౌతికకాయాన్ని ఏఐటియుసి జిల్లా ఆఫీస్ బేరర్స్ చంద్రశేఖర్ రెడ్డి వైయస్ మణి లతో కలిసి ఆశ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హేమావతి చాముండేశ్వరి వడమాల పేట ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులతో కలిసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారి కుమార్తె ప్రవల్లిక ఆశా వర్కర్ గా ఉద్యోగం కల్పించాలని ఆ కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేసియా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వడమాల పేట ఆశా వర్కర్స్ లీలావతి మోహనమ్మ ముని రత్నమ్మ సుధారాణి దేశమ్మ సురేఖ వసంత సుభాషిని మోహనం లక్ష్మి నవనీత భాగ్యలక్ష్మి రాధా చంద్రకళ భారతి రూపవతి రాజేశ్వరి వజ్రమ్మ గంగాదేవి శాంతి తదితరులు పాల్గొన్నారు .

ఏఐటియుసి 104వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద 104వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం కార్మికులుచే జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ అధ్యక్షులు ఎస్. శ్రీరాములు, ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్. శివ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ముంబై నగరంలో ఆవిర్భవించిన భారతదేశం మొట్టమొదటి కార్మిక సంఘం బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి అనేక కార్మిక సమస్యలు సాధించిన చరిత్ర గలదన్నారు. భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని నినదించిన మొదటి సంఘం ఎఐటియుసి అన్నారు. అప్పటి నుండి నేటి వరకు అనేక ఉద్యమ పోరాటాల చరిత్ర గలిగిన కార్మిక సంఘం ఎంతోమంది ప్రజల హక్కుల కోసం తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాడి సాధించిన సంఘం నేటికీ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాల అవుతున్నా ఇంకా అనేక సమస్యలతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కార్మికుల హక్కుల సాధన కోసం అలుపెరగని పోరాటాలకు సిద్ధం కావాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ మహిళా కార్యదర్శి బి.ప్రమీల ఆటో స్టాండ్ అధ్యక్షులు కోటిరెడ్డి, హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నగేష్, శ్రీధర్ నాయుడు,ఈశ్వర్ రెడ్డి,బాలకృష్ణ,ఎల్లయ్య,రమేష్, సిద్దయ్య,ఫయాజ్ లు పాల్గొన్నారు.

గణనాథుని సేవలో ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

విశాలాంధ్ర-ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామిని పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు మిత్రబృందంతో బుధవారం దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం ఆలయ చైర్మన్ దర్శన ఏర్పాటు చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో వెంకటేశు, ఆలయ ఏఈవో ఎన్ .వి .కృష్ణారెడ్డి, పర్యవేక్షకులు కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు బాబు, సురేష్, స్థానిక ఉప సర్పంచ్ విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

వినాయకుని సేవలో ఎమ్మెల్సీ పద్మజ కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం కాకినాడ ఎమ్మెల్సీ పద్మజ కుటుంబ సభ్యులతో బుధవారం కానిపాకం విచ్చేశారు. వారిని ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి స్వాగతం పలికి, స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అందరం వేద పండితులచే ఆశీర్వచనం, స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

శక్తి పీఠంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి

విశాలాంధ్ర - రామచంద్రాపురం: మండలంలోని రాయలచెరువు కట్టక్రింద సమీపంలో వెలసియున్న శ్రీ శక్తి పీఠంలో బుధవారం సాయంత్రం మరకతశక్తి కాళీమాతను దర్శించుకుని ప్రత్యేక పూజలల్లో పాల్గొన్నారు ముందుగా ఆలయ ప్రాంగణంలో చేరుకున్న ఆమెకు ఆలయం కార్యనిర్వాకులు పూర్ణకుంభంతో మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా స్వాగతం పలికారు ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలతోపాటు వివిధ సుగంధ భరిత ద్రవ్యాలతో అమ్మవారికి అభిషేకం అర్చన నిర్వహించారు అనంతరం ఆలయ నిర్వాహకులు వ్యవస్థాపకులు కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వర నంద స్వామిజీ , మాతాజీ రమ్యానంద భారతిలు ఆశీర్వదించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు సామంచి శ్రీనివాసులు శక్తి పీఠం మేనేజర్ శ్రీకాంత్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

10 వ ప్రపంచ క్రాస్ బౌ షూటింగ్ ఛాంపియన్షిప్‌లో సాయి కౌశిక్‌కు సిల్వర్ పతకాలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : గత నెల అక్టోబర్ 26 నుండి 31 వరకు ఆగ్రాలో జరిగిన పదవ ప్రపంచ క్రాస్ బౌ ఛాంపియన్షిప్ -2023 పోటీలకు ఇండియా తరఫున విశాఖకు చెందిన పేపకాయలసాయి కౌశిక్ కు క్రాస్ బౌ రైఫిల్ కాంపౌండ్, రికవ్ కేటగిరీలో రెండు సిల్వర్ మెడల్స్ సాధించాడు. గత రెండు సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో మూడు బంగారు పతకాలతో విశేషంగా రాణించిన కౌశిక్ అంతర్జాతీయ స్థాయి ఈ పోటీలలో పతకాలు సాధించాడు. పదవ ప్రపంచ క్రాస్ బౌ రైఫిల్ షూటింగ్ ఛాంపియన్షిప్ ఆసియాలోనే తొలిసారిగా ఆగ్రాలో ఈ ఛాంపియన్షిప్ ఆతిథ్యం ఇచ్చే అవకాశం రావడం గర్వించదగ్గ విషయం. ఈ అంతర్జాతీయ పోటీలకు ఎస్టోనియా, ఆస్ట్రేలియా, స్వీడన్, ఫిన్లాండ్, యూఎస్ ఏ, యూకే, పోర్చుగల్ సహా తమిళనాడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర,కేరళ, యూపీ నుండి 65 మంది క్రీడాకారులు పోటీపడ్డారు. ఈ పోటీలలో ఇండియా- 36, ఎస్టోనియా-35,స్వీడన్ -9, అమెరికా-4, యూకే-3 పథకాలు సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన కేంద్రమంత్రి ఎస్పీ సింగ్ భగేల్, పోలీస్ కమిషనర్ ప్రతేందర్ సింగ్ , సీబీఎస్ఈ కోఆర్డినేటర్ రామానంద్ చౌహన్, మినిస్టర్ మహేంద్ర ఆదిర్మాన్ చేతుల మీదుగా పతకాలు అందుకున్నాడు. ఈ విజయం సాధించడం పట్ల ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ రేవంత్, స్కూల్ యాజమాన్యం,భారత్ షూటింగ్ అకాడమి డైరెక్టర్ గణేష్, తల్లిదండ్రులు శ్రీనివాస్ కుమార్, సంధ్య కళ్యాణి, నగర ప్రముఖులు ఆల్ రౌండర్ సాయి కౌశిక్ కు అభినందనలు తెలియచేశారు.

తహశీల్దార్‌కు డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీఓ కిరణ్ కుమార్ ను గూడూరు తాసిల్దార్ గా పని చేస్తున్న లీలారాణి బుధవారం మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలినారు. బాల లీలా రాణి తాసిల్దార్ డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి సాధించారు. ఈ మేరకు ప్రభుత్వం జీఓను విడుదల చేసింది. ఈ సందర్భంగా బుధవారం ఆమె ఆర్డిఓ కిరణ్ కుమార్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. విధులు సక్రమంగా నిర్వహించేందుకు సహకరించిన గూడూరు మండల ప్రజలకు కూడా కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీసిటీని సందర్శించిన 'జాగృతి జి20 స్టార్టప్ 20' యాత్రా బృందం

విశాలాంధ్ర- సత్యవేడు:దేశంలోని వివిధ రాష్ట్రాలు మరియు జి20 దేశాలకు చెందిన సుమారు 520 మంది 'జాగృతి జి20 స్టార్టప్ 20 యాత్ర' బృంద సభ్యులు బుధవారం శ్రీసిటీ సందర్శించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను తయారుచేసే లక్ష్యంతో జాగృతి సేవా సంస్థాన్ స్వచ్ఛంద సంస్థ ఏటా చేపట్టే ఈ జాగృతి యాత్ర, ప్రత్యేక రైలు ప్రయాణం ద్వారా దేశమంతా పర్యటించి, వివిధ రంగాలలో ఆదర్శవంతులను (రోల్ మోడల్‌లు) కలుసుకుని వారితో సంభాషించడం ద్వారా యాత్రికులలో స్ఫూర్తిని నింపుతుంది.బృందానికి సాదర స్వాగతం పలికిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, జాగృతి యాత్ర బృందం శ్రీసిటీకి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు.ప్రపంచ తయారీ కేంద్రంగా ఎదగాలన్న భారతదేశ ఆశయానికి ఊతమిస్తూ,భారీ ఉద్యోగాల కల్పనతో అత్యంత అనుకూల వ్యాపార నగరాల్లో ఒకటిగా రూపుదిద్దుకున్న శ్రీసిటీ, జాగృతి యాత్ర దర్శనీయ స్థలాల్లో చేర్చబడడం, ఆరవ సారి సందర్శనకు రావడం తాము అత్యంత గౌరవప్రదంగా భావిస్తున్నామన్నారు.కచ్చితంగా ఈ యాత్ర వారి జీవితాల్లో ఆశించిన మార్పును తీసుకువస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.వారు ఆశించిన మంచి భవిష్యత్తు పొందాలంటూ యాత్రికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.శ్రీసిటీ ప్రత్యేకతల గురించి వివరిస్తూ, దేశంలోనే అతిపెద్ద వ్యాపార గమ్య స్థానాలలో ఒకటిగా, దేశ వ్యాప్తంగా విదేశీ పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉన్న 'తయారీకి పది గొప్ప ప్రదేశాలలో' ఒకటిగా శ్రీసిటీ ఎదిగిందని రవీంద్ర సన్నారెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం 28 దేశాల నుండి 210 పైగా కంపెనీలు శ్రీసిటీలో పెట్టుబడి పెట్టాయన్నారు.ఆటోమోటివ్, లోకోమోటివ్స్, ఎలక్ట్రానిక్స్, ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్స్, ఎఫ్ఎంసీజీ, ఫుడ్ ప్రాసెసింగ్, వేర్‌హౌసింగ్ ఇతర పలు విభాగాలకు చెందిన పరిశ్రమలు ఇందులో ఉన్నాయని తెలిపారు. కార్బన్-న్యూట్రల్ తయారీ కేంద్రంగా గుర్తింపు పొందాలనే లక్ష్యంతో పలు పర్యావరణ హిత కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు స్థిరమైన పర్యావరణ వ్యవస్థ ఏర్పాటు కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు వివరించారు.పర్యటనలో భాగంగా తాము రోల్ మోడల్ గా ఎంచుకున్న డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డిని కలిసి ముచ్చటించారు. వివిధ అంశాలపై ప్రశ్నలు వేసి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అనంతరం, శ్రీసిటీ పరిసరాలను వీక్షించడంతో పాటు ఈ-ప్యాక్, అంబర్, థెర్మాక్స్, వీఆర్వీ, ఆక్సిలెంట్ ఫార్మా, ఏఎల్ఎఫ్, జడ్ టి టి, ఎంఎండి, ట్రూన్ టెక్నో ఫ్యాబ్, బెర్జిన్ పైప్స్ పరిశ్రమలను సందర్శించారు. శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, వ్యాపారానుకూల వాతావరణం, స్థిరమైన పర్యావరణ వ్యవస్థ, ఉపాధి, ఉత్పత్తి సామర్థ్యం అద్భుతమంటూ ఈ సందర్భంగా వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.తమ బృందానికి సందర్శన అవకాశం కల్పించిన శ్రీసిటీ యాజమాన్యానికి జాగృతి సంస్థ సీఈఓ అశు తోష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, దేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక నగరంగాఎదుగుతున్న శ్రీసిటీ, తాము సందర్శనకు వచ్చే ప్రతిసారి కొత్తదనంతో కొత్త పరిశ్రమలతో కనిపిస్తోందని ప్రశంసించారు. తమ యాత్రా బృందానికి ఈ ప్రాంతం నిజంగా ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు.

విడిది మండపాల నిర్మాణ పనులు వేగవంతం చేయండి

-అంజూరు తారక శ్రీనివాసులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కైలాసగిరి ప్రదక్షిణ మార్గంలో స్వామి అమ్మవార్ల విడిది మండపాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సూచించారు. ఈ మేరకు ఆయన బుధవారం గిరి ప్రదక్షిణ మార్గంలో విడిది మండపాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ... గిరి ప్రదక్షిణ మార్గంలో ఎనిమిది విడిది మండపాలు నిర్మిస్తున్నామన్నారు. వచ్చే సంక్రాంతి నాటికి వీటిని అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులను కోరారు. ఈ ఏడాది నుంచి గిరిప్రదక్షిణలో స్వామి అమ్మవార్లను చలువ పందిళ్ల కింద కాకుండా నూతన మండపాలలో సేద తీర్చుకునే విధంగా ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈ వేణుగోపాల్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ బాలాజీ, స్థపతి కుమార్, చైర్మన్ సిసి సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో బిసి సంక్షేమ శాఖా మంత్రి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుమల తిరుపతి రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం రాత్రి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనార్థం ఆలయానికి చేరుకున్న రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మరియు వెనుక బడిన తరగతుల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ కి ఆలయ ఏఈఓ రమేష్, టెంపుల్ ఇన్స్పెక్టర్ స్వాగతం పలికారు. మంత్రి ముందుగా తులాభారం మొక్కులు చెల్లించుకున్న అనంతరం ఆలయ ధ్వజ స్తంభమునకు మొక్కి శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనం పలకగా ఆలయ ఏ ఈ ఓ తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం మంత్రి తిరుమలకు బయలుదేరి వెళ్ళారు.అమ్మవారి దర్శనానికి ముందు మంత్రి కి రేణిగుంట విమానాశ్రయం నందు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య మరియు సహాయ వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి కృష్ణయ్య సాదర స్వాగతం పలికారు.

బీఎల్వోలతో ఎన్నికల అధికారి సమావేశం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ఓటరు లిస్టు నుండి పేర్లు తొలగించేటప్పుడు... కొత్త ఓటర్లను నమోదు చేసే విషయంలో చాలా పకడ్బందిగా, అన్ని ఆధారాలతో ఉండాలని బూత్ లెవల్ అధికారులకు తిరుపతి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ దామలచెరువు హరిత సూచించారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం రాత్రి బూత్ లెవెల్ ఆఫీసర్స్ తో జరిగిన సమావేశంలో కమిషనర్ హరిత బిఎల్వోలకు సూచనలు ఇస్తూ ముసాయిదా ఓటర్ జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు. క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి జాబితాలోని ఓటర్ల వివరాలను మరోసారి పరిశీలించి తుది జాబితా సిద్ధం చేసేందుకు పని చేయాలన్నారు. ఇప్పటికే ప్రచురించబడ్డ ముసాయిదా ఓటర్ల జాబితాలో ముఖ్యంగా చనిపోయిన వారి ఓట్లను తొలగించి వున్న వాటిని మరోసారి బాగా పరిశీలించాలని, చనిపోయిన వారి డెత్ సర్టిఫికేట్ ఉం? లేదా? అని పరిశీలించాలని, చనిపోయిన వారికి సంబంధించిన సంబంధికుల నుండి అర్జీ స్వీకరించి ఉండాలనే విషయాలను పరిగణలోకి తీసుకొని రికార్డులు సిద్ధం చేయాలన్నారు. డిసెంబర్ 9 వరకు 18 సంవత్సరాలు నిండిన వారిని కొత్తగా ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ముసాయిదా జాబితా ఓటర్ల వివరాలు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయని, ప్రజలు కూడా తమ పేర్లు ఉన్నాయో లేదో సరిచూసుకోవాలనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో ఓటర్ నమోదు అదనపు అధికారులు తిరుపతి ఎమ్మార్వో వెంకటరమణ, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, స్మార్ట్ సిటీ జిఎం చంద్రమౌళి, బిఎల్వోలు పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం

విశాలాంధ్ర -సూళ్ళూరుపేట : ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా సులూరుపేట లోని పీర్ల చావడి సెంటర్ వద్ద గల శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంతరెడ్డి , వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు కలతూరు శేఖర్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు మన ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాల సైతం లెక్కచేయకుండా నిరాహార దీక్షలు చేసి మహానుభావులు శ్రీ పొట్టి శ్రీరాములు అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఐతా శ్రీధర్, కాకి శ్రీరామ్మూర్తి, వెంకటసుబ్బయ్య, ఎం ఎం భాస్కర్, అయిత రాజు, గాండ్ల వీధి సచివాలయ ఇంచార్జ్ రాజశేఖర్, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శంకరుని ఆశీస్సులతో చంద్రన్న విడుదల

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, డా.జి.దశరధాచారి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జగన్మోహన్ రెడ్డి కక్ష పూరితంగా అక్రమ కేసులు బనాయించడంతో యాభై రోజులకు పైగా జైలులో ఉండిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మరియు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు శంకరుని ఆశీస్సులతో విడుదల అయ్యారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి పేర్కొన్నారు. శ్రీజ్ఞానప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దివ్యాశీస్సులతో గౌరవ హైకోర్టు మంజూరు చేసిన మధ్యంతర బెయిల్ తో నిన్నటి రోజు రాజమండ్రి కేంద్ర కారాగారం నుండి నారా చంద్రబాబు నాయుడు విడుదలైన సందర్భాన్ని పురస్కరించుకొని ఈరోజు తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకుడు డా.యం.ఉమేష్ రావు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారికి తమ తలనీలాలు సమర్పించుకొని మొక్కు తీర్చుకున్నారు. తన పాలనా అసమర్థతను ప్రజలు తిరస్కరిస్తుండటాన్ని జీర్ణించుకోలేని జగన్మోహన్ రెడ్డి తన అణచివేత సిద్ధాంతంతో పోలీసులను అడ్డు పెట్టుకొని అక్రమ కేసులతో తెలుగుదేశం పార్టీ శ్రేణులను లొంగదీసుకోవాలనుకునే ప్రయత్నాలు ఎన్నటికీ ఫలించవని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి మరియు బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు హెచ్చరించారు.చట్టాన్ని అతిక్రమించి సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా విధులు నిర్వర్తించే ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి పై రాబోయే రోజుల్లో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డా.యం.ఉమేష్ రావు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ చైర్మన్ డి.వి.నారాయణ, తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి మరియు బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు బీమాల భాస్కర్ ముదిరాజ్, చిల్లకూరు మణి, పూల శేఖర్, చింతగింజల సునీల్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం:చెవిరెడ్డి

విశాలాంధ్ర - పాకాల : నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడమే తన లక్ష్యమని చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక పట్టణంలో 1.85 కోట్ల రూపాయల వ్యయంతో ఆధునిక వసతులతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అంతకు మునుపు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడానికి విచ్చేసిన వారిరువురికి వైద్య సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్కడ ప్రతి రోజూ ఇద్దరు వైద్యులు , ముగ్గురు స్టాఫ్ నర్సులు , ఫార్మసిస్ట్ తో పాటు ఒక నర్స్ పనిచేస్తారన్నారు. అన్ని రకాల మందులు అందుబాటులోకి తీసుకొని వస్తామని ప్రజలందరూ వైద్య సేవలను వినియోగించుకోవాలన్నారు. ఇప్పటికే అన్ని గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి 43 రకాల రక్తపరీక్షలు ,గుండె పరీక్షలు పూర్తి చేయడం జరిగిందని ప్రజల కు మెరుగైన వైద్యం అందించడమే తన లక్ష్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మజా రెడ్డి, ఇరం గారి పల్లి గ్రామ సర్పంచ్ వసంత, వైద్య సిబ్బందితో పాటు అధిక సంఖ్యలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పులివర్తి నాని

విశాలాంధ్ర - రామ చంద్రపురం: రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం చేపడుతున్న భవిష్యత్తు గ్యారెంటీ బాబు గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పులివర్తినాని పిలుపునిచ్చారు మండలంలోని దేశూరి కండ్రిగ దళిత వాడ,కమ్మపల్లి ఆది ఆంధ్రవాడ వాడల్లో భవిష్యత్తు గ్యారెంటీ బాబు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి భవిష్యత్తు గ్యారెంటీ బాబు గ్యారెంటీ కరపత్రాలను పంచారు ప్రజలకు తెలుగుదేశం పార్టీ మహానాడులో ప్రకటించిన పథకాల గురించి వివరించారు.ఈ సందర్భంగా పులివర్తినాని మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఇటీవల జరిగిన మహానాడులో చంద్ర బాబు నాయుడు ప్రకటించిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తిరిగి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి గా తనను ఎమ్మెల్యే గా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, సీనియర్ నాయకుడు జనార్దన్ చౌదరి, చినబాబు, ఉమాపతి నాయుడు, కొట్టే నరసింహ రెడ్డి, రావిళ్ళ గిరిబాబు మురళి నాయుడు, నాయకులు మధుసూదన్ రెడ్డి, కొట్టే ధనుంజయ రెడ్డి, కొల్లాంగుంట మునిరామిరెడ్డి, కొట్టే గిరిధర్ రెడ్డి చెరుకూరి రవి సాయిప్రతాప్ రెడ్డి,ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

షర్మిలకు డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: పద్మావతి విశ్వవిద్యాలయం పరిశోధకురాలు షర్మిల షణ్ముగంకు డాక్టర్ ప్రధానం చేసినట్టు పరీక్షల విభాగం సీఈ వెల్లడించారు. సెరికల్చర్ విభాగంలో సూక్ష్మజీవుల గట్ ఫ్లోరా విశ్లేషణ బాంబిక్స్ మోరీ యొక్క కొన్ని జాతులు మరియు దాని ఉత్పత్తికి సిల్క్ మరియు ఫెకండిటీ, అంశంపై ప్రొఫెసర్ డాక్టర్ డి.ఎం.మమత పర్య వేక్షణలో పరిశోధనను పూర్తి చేశారు.

పొట్టి శ్రీరాములుకు బీజేపీ నేతల ఘన నివాళి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరులైన పొట్టి శ్రీరాములు విగ్రహానికి బీజేపీ జిల్లా నేతలు బుధవారం ఘనంగా పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఆ మేరకు బీజేపీ జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్ రెడ్డి నేతృత్వంలో బిజెపి తూర్పు మండల ఉపాధ్యక్షుడు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, టీచర్ తిరుమలయ్య, కస్పా పద్మనాభం, వాసు స్వామి తదితరులు పొట్టి శ్రీరాములుకు నివాళి అర్పించి పేదలకు, రోగులకు అన్నదానం చేశారు.

గుండెపోటుతో పంచాయతీ కార్మికుడు మృతి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి పంచాయతీ, వికలాంగుల కాలనీకి చెందిన నరసింహులు చంద్రగిరి పంచాయతీ కార్యాలయంలో స్వీపర్ గా, పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్యం కార్మికుడుగా సేవలందించారు. బుధవారం సాయంత్రం నరసింహులుకు గుండెపోటుతో రావడంతో అకస్మాత్తుగా మృతి చెందాడు. పంచాయతీ కార్మికుడు నరసింహులు మృతితో చంద్రగిరి పంచాయతీ సర్పంచ్ రూపారామ్మూర్తి, ఈవో మహేశ్వరయ్య, సిబ్బంది దిగ్భ్రాంతికి గురై సంతాపం వ్యక్తం చేసారు.

బీజేపీ నేత మృతికి ఎమ్మెల్యే భూమన సంతాపం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: బీజేపీ నాయకులు ఎమ్.ఆర్.రాజా మృతి పట్ల టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రాజా భౌతిక కాయానికి బుధవారం రాత్రి పూలమాల వేసి, నివాళ్లర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలన్నారు. రాజా కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సోమల ఎస్.ఐ.నరసింహులు జిల్లా అధికారులు ఆదేశాల మేరకు విద్యార్థిని విద్యార్థులకు ప్రస్తుతం సమాజంలో సాంకేతికంగా ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. కానీ నూతన సాంకేతిక విధానంలో ఎంత మేలు చేస్తుందో అంతే నష్టం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ క్రమంలో సమాజంలో తెలియని వారికి మీ వంతు గా సైబర్ నేరాలు గురించి అలాగే సెల్ ఫోన్ ల తో కలిగే నష్టాల ను ప్రజలు కు తెలియజేసి మీ వంతు సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ,అధ్యాపకులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైఎస్ జగన్మోహన్ రెడ్డి రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తుకు గ్యారంటీ - ఇది బాబు ష్యూరిటీ

విశాలాంధ్ర -పుత్తూరుటౌన్ :పుత్తూరు మున్సిపాలిటీ 22వ వార్డు ఆరేటమ్మ కాలనీలో బాబుష్యూరిటి- భవిష్యత్తుగ్యారెంటీకార్యక్రమం ఘనంగాప్రారంభమైంది భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మహాశక్తి, తల్లికి వందనం, పూర్ టు రిచ్, యువగళం అన్నదాత బీసీలకు రక్షణ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ స్కీముల ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలతో ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయించారు.ఈ కార్యక్రమంలో పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు పుత్తూరు మున్సిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్ జి. జీవరత్నం నాయుడు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య, చిత్తూరు పార్లమెంటు టీఎన్టియుసి అధ్యక్షులు 20వ యూనిట్ ఇంఛార్జ్ ఆర్.మాధవ నాయుడు, చిత్తూరు పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగరెడ్డి, పుత్తూరు పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్. ఎస్. ధనపాల్, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఆర్.యుగంధర్, మాజీ వైస్ చైర్మన్లు డి.ఎస్.గణేష్, ఏ.ఆనంద్, పుత్తూరు రూరల్ పార్టీ అధ్యక్షుడు డి.రవికుమార్, మాజీ అధ్యక్షుడు కరుణా యాదవ్, ప్రధానకార్యదర్శి ఏ.బాలాజీ టిడిపి నాయకులు అన్బు, కన్నన్, సుబ్రమణ్యం నాయుడు, నాగేంద్ర, బి.ఎస్.హరి, గోపి ఆచ్చారి, అశోక్, చెంచయ్య, ఏలుమలై రెడ్డి, హమీద్ భాషా, మోహన్, నవీన్, కుమార్, జి.బాబు, గురు ప్రసాద్, గోపీనాథ్, రాము, ప్రసాద్, సతీష్, శేఖర్, సుబ్బమ్మ, లక్ష్మీ, కుప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్య, ఆరోగ్య రంగాలకు అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర - గూడూరు : లయన్స్ క్లబ్ విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆ క్లబ్ సీనియర్ సభ్యుడు రియాజ్ అహ్మద్ తెలిపారు. బుధవారం గూడూరు పట్టణంలోని పూల తోట గిరిజన కాలనీ అంగన్వాడీ కేంద్రంలో అవసరమైన పలు పరికరాలను ఆ క్లబ్ సభ్యులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి లయన్స్ క్లబ్ సహకరిస్తుందని ప్రకటించారు. లయన్స్ క్లబ్ నెరవేస్తున్న సేవా కార్యక్రమాలకు సభ్యులు అందిస్తున్న సహకారం ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓలను క్లబ్ సభ్యులు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.